సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
సోమవారం,24 జూన్ 2024



# 'పీఎం జన్‌మన్' పథకం కింద నిధులు మంజూరు



**- జాతీయ ఆదివాసీ సంరక్షణ సమితి అధ్యక్షులు కారం సీతారామన్న దొర**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అరకు పార్లమెంట్ పరిధిలో మన్యం రహదారుల అభివృద్ధికి పీఎం జన్‌మన్ పథకం కింద రూ.36 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు జాతీయ ఆదివాసీ సంరక్షణ సమితి అధ్యక్షులు కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) ఎన్డీఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో మూడు మండలాల్లో రూ.36 కోట్లతో 20 రహదారులు అభివృద్ధి చేయుటకు నిధులు మంజూరు చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతగిరి మండలంలో 8 రహదారులు, అరకులోయ మండలంలో 2 రహదారులు, డుంబ్రిగుడ మండలంలో 10 రహదారులను తారు రోడ్లుగా అభివృద్ధి పరుస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. మన్యం ప్రజల డోలీ మోతలు ఫుల్ స్టాప్ పడినట్టు అయిందన్నారు. ఆగస్టు నాటికి టెండర్లు ప్రక్రియ పూర్తి చేసి, పనులు ప్రారంభించాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను కోరారు. అనంతగిరి మండలంలో గుమ్మకోట-గాలిపాడు మధ్య 8 కిలోమీటర్లు మేర రహదారి అభివృద్ధికి రూ.6.6 కోట్లు, ఎన్.ఆర్. పురం-గాదిలలోవ వరకు 8 కిలోమీటర్లకు రూ.7 కోట్లు, అరకులోయ మండలంలో బస్కీ రహదారిలో 11 కిలోమీటర్లు పూర్తిస్థాయి మరమ్మతులకు రూ.3.3 కోట్లు మంజూరు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వానికి మన్యం ప్రజలు రుణపడి ఉంటారన్నారు. వీటన్నింటికి అటవీ శాఖ అనుమతులు ఆలస్యం చేయకుండా తక్షణమే అనుమతులను ఇవ్వాలని ఎన్డీఏ ప్రభుత్వం కోరారు, మూడు మండలాల్లో పలు ప్రధాన రహదారుల మరమ్మతులకు మరిన్ని నిధులు మంజూరు చేయాలని కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) ఎన్డీఏ ప్రభుత్వాన్ని కోరారు.



## రోగులకు మెరుగైన వైద్యసేవలు

# అందించాలి

**- రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్**

**- కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిని సందర్శించిన మంత్రి**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** అనంతరం కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో డయేరియాతో చికిత్స పొందుతున్న రోగులను మంత్రి పరామర్శించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పెద్దాపురం నియోజకవర్గం లోని వేట్లపాలెం గ్రామం నుండి 16 మంది డయేరియా బారినపడి హాస్పిటల్లో జాయిన్ అయ్యారని, 42 సంవత్సరాల ఒక మహిళ మృతి చెందారన్నారు. వీరే కాకుండా రాజమండ్రి నుంచి ఒక పేషెంట్ వైద్యం నిమిత్తం ఇక్కడ ఈ ఆస్పత్రిలో జాయిన్ అవ్వడం జరిగిందని, వారందరినీ పరామర్శించేందుకు ఆసుపత్రికి రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి వద్ద ఈ విషయాన్ని కూడా ప్రస్తావించడం జరిగిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో అలసత్వం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని ఇప్పుడు చంద్రన్న పాలన వచ్చిందని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అందరికీ మంచి వైద్య సహాయం అందించాలని సూచించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆస్పత్రిలో గతంలో కార్మికులకు సంబంధించి ఎక్కువ మంది పనిచేస్తున్న కూడా తక్కువ మంది చూపించి వారికి తక్కువ వేతనాలు ఇస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఈ అంశంపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి ముందస్తు చర్యలు తీసుకొని రావడం జరిగేదని ఆయన తెలిపారు.

సీజన్ల వారీగా వర్షాకాలం వస్తుందంటే మంచినీటి క్లోరినేషన్ చేయడం, వేసకాలం వచ్చిందంటే కాలువలు తవ్వడం తదితర వాటిని చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో అసలు సమీక్షలే నిర్వహించలేదని ఆయన అన్నారు. గ్రామపంచాయతీలో నిధులు లేకుండా చేయడం వల్ల మంచి నీటి ట్యాంకులను కూడా శుభ్రం చేయడానికి నిధులు లేవని సర్పంచులే తెలియజేసినట్లు ఎమ్మెల్యే కొండబాబు తెలిపారు.

గ్రామపంచాయతీ నిధులు అన్నిటిని గత ప్రభుత్వం డైవర్షన్ చేసిందని వాటిని కూడా ఇప్పుడు పర్యవేక్షణ చేసి మంచినీటి సదుపాయాలు కల్పించడమే కాకుండా పరిశుభ్రత కార్యక్రమాలను మెరుగుపరిచి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు తెలియజేశారు.

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా

# పరిపాలన

**- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు సక్రమమైన పరిపాలన అందిస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ఆదివారం తొలిసారిగా కాకినాడకు విచ్చేసిన మంత్రి స్థానిక రోడ్డు భవనాల అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భగా కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాస్ మాట్లాడుతూ వైసిపి పార్టీ నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 175 సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను గాలికి వదిలేయడంతో ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ పేర్కొన్నారు. 2014 నుండి 2019 వరకు చంద్రబాబు పాలనలో చంద్రన్న భీమా ద్వారా రెండు కోట్ల 16 లక్షల మంది లబ్ధి పొందడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం కోటి 25 లక్షల మంది మాత్రమే కార్మికులు లబ్ధి పొందారని ఆయన తెలిపారు. అదేవిధంగాఎస్సీ,బీసీ,ఎస్టీ కార్పొరేషన్‌లను వైసీపీ నిర్వీర్యం చేసిందన్నారు. ఇవన్నీ గమనించిన ప్రజలు రాష్ట్రంలో కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో నెగ్గించుకున్నారని ఆయన పేర్కొన్నారు. గెలిచిన ఎమ్మెల్యేలు నియోజవర్గంలో ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సూచించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో గతఐదు సంవత్సరాలలో ఇసుక పేరుతో దోపిడీ చేశారన్నారు. సామాన్యులకు ఇసుక దొరకపోవడం వలన ఆ ప్రభావం భవన కార్మికుల మీద పడిందన్నారు. భవన కార్మికుల సంక్షేమాన్ని వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. ఇసుకకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కొత్త పాలసీని తీసుకు రావడం జరిగుతుందని దీనివల్ల భవన నిర్మాణ కార్మికులకు మేలు జరుగుతుందన్నారు.ప్రభుత్వ స్థలాలలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మా ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలు ఉండవు అన్నారు. కార్మికులు యొక్క మూడు వేలు కోట్లు నిధులు గత ప్రభుత్వంలో దారి మళ్లించారాన్నారు. లిక్కర్, ఇసుక దోపిడీతో రాష్ట్రాన్ని లూటీ చేశారని మంత్రి సుభాష్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల మధ్యకువెళ్లిపని చేయాలని చెప్పారన్నారు. అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తాం. ప్రజల సమస్యలపై పని చేద్దాం అని మంత్రి అన్నారు. కక్ష సాధింపు చర్యలు ఉండవు అని, సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. జగన్ ప్రభుత్వంలో ఎన్నోపరిశ్రమలురాష్ట్రం వదలి వెళ్లిపోయాయన్నారు. ఇసుక వ్యాపారం వల్ల భవన కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. రాష్ట్రం మొత్తం అవినీతిమయం చేసిన పార్టీ వైసిపి, ప్రభుత్వ సొమ్మును మాత్రమే ప్రజలకు ఇచ్చారు అన్న సంగతి జగన్ గుర్తుపెట్టుకోవాలి. జగన్ జేబు నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆయన తెలిపారు.

తాను ఒక కార్మికుడిలా పని చేస్తాని మంత్రి పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు చెప్పటిందని, ఎటువంటి అనుమతులు లేకపోతే ప్రభుత్వం తనపని తాను చేసుకుపోతుందన్నారు. వైసిపిలో ఉన్న 11 మంది ఎమ్మెల్యేలు వెళ్ళిపోవడానికి చూస్తున్నారు. వారికి తలుపులు మూసేసాం అని మంత్రి అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ కార్మిక శాఖ మంత్రిగా శభాష్ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన జిల్లాకు రావడం జిల్లా ప్రజల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికశాఖ అనేది చాలా ముఖ్యమైన శాఖ అని అలాంటి శాఖను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని కార్మికశాఖ తెలుగుదేశం ప్రభుత్వం స్థాపించిన తర్వాత తన జెండాలోనే కార్మికుల ప్రధాన్యత గురించి, రైతుల ప్రాధాన్యత గురించి, గృహ నిర్మాణం ప్రాధాన్యత గురించి వివరించారని, వివరించడమే కాకుండా కార్మికుల సంక్షేమం కోసం పని చేశారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండాలని ఉద్దేశంతో గృహాన్ని, కార్మికుల శ్రేయస్సు కోసం చక్రాన్ని, రైతుల కోసం ఒక నాగలి గుర్తులు జెండాలో పొందుపరిచారని వారి శ్రేయస్సు కోసం తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో పని చేసిందని ఆయన తెలిపారు .ప్రత్యేకించి కార్మిక శాఖ గురించి ప్రత్యేకంగా పనిచేయడం జరిగిందని ఎక్కడైతే కార్మికులు పనిచేస్తున్నారో అక్కడ యజమానుల చేత నష్టపరిహారం ఇప్పించడమే కాకుండా ప్రభుత్వం తరపున కూడా సహాయం అందజేయడం జరిగేదని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో కార్మికులకే పని లేకుండా పోయిందని ఆయన తెలిపారు. కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు కాకినాడలో ధర్నా చేసినపుడు ప్రతిపక్షంలో ఉన్న లోకేష్ వచ్చి లక్ష రూపాయలు సహాయం చేశారు గాని వైసీపీ ప్రభుత్వం ఒక రూపాయి కూడా సహాయం అందించలేదని ఆయన తెలిపారు. ఇటువంటి ముఖ్యమైన శాఖను సుభాష్‌కి ఇవ్వడం అభినందనీయమని ఆయన అన్నారు. రాష్ట్రంలో కార్మిక సమస్యలను అందరి ప్రజాప్రతినిధితో సుభాష్ తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తారని, చంద్రన్న భీమా కూడా అందరికీ అందే విధంగా మంత్రి కృషి చేస్తారని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మికులకు అండగా ఉండి కార్మికుడు బాగుండేలాగా ఈ ప్రభుత్వం చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పత్రిక విలేకరుల సమావేశంలో పెంకె శ్రీనివాస్ బాబా, సిటీ అధ్యక్షుడు వీరు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణహిత కార్యక్రమాలలో అందరూ పాల్గొనాలి

**- డాక్టర్ బిఈవిఎల్ నాయుడు**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, ఉన్నత భారత అభియాన్ వాలంటీర్లు కాకినాడ ఎన్టీఆర్ బీచ్ లో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. కాకినాడ ఎన్టీఆర్ బీచ్ లో ఆల్ ఈజ్ వెల్ సంస్థ ఆధ్వర్యంలో 1000 కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.

తొలి విడత కార్యక్రమంలో సుమారు 250 మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ , యు బి ఏ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పర్యావరణ హిత కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.

పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి పౌరుడు విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఆల్ ఈజ్ వెల్ సంస్థ ఫౌండర్ చైర్మన్ ఎన్ కిషోర్ కుమార్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, ఎల్ దివాకర రావు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన దినోత్సవం ఘన నివాళులర్పించిన బిజెపి



కూనవరం, మేజర్ న్యూస్ : భారతీయ జనసంఘస్థాపకుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారు దేశ విభజన అనంతరం దేశంలో పరిణామాలు నెహ్రూ సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మితిమీరిన పోకడలు దేశాన్ని జాతిని నిర్వీర్యం చేస్తూ నియంతృత్వ పోకడలతో అఖండ భారత్ ను కండ భారత్గా చీల్చి దేశంలో లక్షలాదిమంది జాతి పౌరులని మతహింస పేరుతో బలవంతపు మతమార్పిడులు వారిపై విధ్వంస చర్యలు చేయడం వలన దేశ అఖండతకు ముంపు కలుగుతుందని ఉద్దేశంతో ఆరోజు కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా భారతీయ జనసంగ్ పార్టీ ఏర్పాటు చేసి అత్యధిక జనాభా కలిగిన దేశంలో అన్ని వర్గాల ప్రజలకు చట్టపరంగా రక్షణ కల్పించాలని భారతీయ సంస్కృతి మర్యాదలను కాపాడాలని సంకల్పంతో ఒకే దేశం ఒకే ప్రజా ఒకే చట్టం నినాదంతో అఖండ భారత్ కలలను సహకారం చేయాలని సంకల్పంతో ఆరోజు నెహ్రూ కుంచిత రాజకీయాలను ఎండగడుతూ జమ్మూ కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు చేయాలని దేశంలో అందరికీ ఒకే చట్టబద్ధత కల్పించాలని పోరాడి ఆరోజు ఉన్న నెహ్రూ కుట్రలకు 23/8/1953 లో కాశ్మీర్ నందు మరణించడం జరిగింది. వారి స్ఫూర్తిని వారి సిద్ధాంతాలని ఆదర్శంగా తీసుకొని ఈరోజు భారతదేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈరోజు దేశ అఖండతకు భంగం కలగకుండా వివాదాస్పదమైన కుట్ర పూర్విత్తమైన 370 ఆర్టికల్ ను రద్దు చేయడం జరిగింది. వారి కలలను సాకారం చేస్తూ ఈరోజు దేశంలో అత్యధిక పెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీగా ప్రపంచంలో అత్యధిక సభ్యత్వం ఉన్న జాతీయ పార్టీగా ఈరోజు ఎదరడం జరిగింది.కూనవరం మండల కేంద్రమైన భీమవరంలో కిసాన్ మోర్చా జిల్లా నాయకులు ఎన్ సత్యనారాయణ గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించి వారికి నీరాజనాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంకు బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి నోముల రామారావు ఏ ఎస్ ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకయ్య మండల కిసాన్ మోర్చా నాయకులు మడకం లక్ష్మణరావు మండల యువమోర్చా మునిగల నాగేంద్ర మడకం శ్రీను కారం వెంకటేష్ గొంది నాగేశ్వరరావు మండల కార్యదర్శి తుష్టి వీరబాబు పాల్గొని వారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో బలవంతపు మతమార్పిడులు నిర్వహిస్తూ జాతి విధ్వంసానికి కొన్ని మత చాందస వాదులు ఒక ప్రణాళిక బద్ధంగా గిరిజన సంస్కృతులను నాశనం చేస్తూ గ్రామాలలో మాయ మాటలు చెప్పి మతమార్పిడులు చేస్తున్నారు దానివలన అనుభవిస్తున్న రిజర్వేషన్లు తొలగిపోతాయని బిజెపి నాయకులు హెచ్చరించడం జరుగుతుంది. ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు దృష్టి పెట్టాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. భారతీయ జనతా పార్టీ రానున్న 5 ఏళ్లలో ఏజెన్సీ ప్రాంతంలో బలమైన ప్రత్యామ్నాయంగా మారుతుందని తెలపడంలో ఏ విధమైన సందేహం లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామారావు పాయ వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రధాన రహదారికి అడ్డుగా పడిన భారీ వృక్షం

**- పోలీసులు చొరవతో ట్రాఫిక్ యధాతధం**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని బోర్నగూడెం సమీపంలో ప్రధాన రహదారిపై భారీ వృక్షం కూలి పడడంతో ఆదివారం ఉదయం వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. మండలంలోని శనివారం రాత్రి నుండి కురుస్తున్న వర్షానికి భారీ వృక్షం నేలకొరిగి ఏలేశ్వరం నుండి నర్సీపట్నం వచ్చిపోయే వాహనాలకు అడ్డంగా పడడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. సమాచారం తెలుసుకున్న జడ్డంగి ఎస్సై రఘునాథరావు ఆధ్వర్యంలో పోలీసులు యువకులు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని లెక్క చేయక కోత మిషన్లతో చెట్లు కొమ్మలు తొలగించి వృక్షాన్ని రోడ్డు పక్కకు తీయడంతో వాహనాల యధావిధిగా రాకపోకలు సాగించాయి. దీంతోప్రయాణికులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మూసివేసిన ఔట్‌లెట్‌ను వెంటనే తొలగించి తూరంగి ముంపును నివారించండి

**- పౌర సంక్షేమ సంఘం డిమాండ్**



**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ :** తూరంగి గ్రామ పంచాయతీ సమస్యలకు కొలువై ఉందన్న విషయం అందరికి తెలిసిందేనని, ఈ రెండు రోజులుగా కురిసిన వర్షాలకు జయప్రకాష్ నగర్, జడ్పీస్కూల్ ఆవరణ తదితర ప్రాంతాల్లో కాలువలు సరిగా ప్రవహించక ఈ ప్రాంతాలన్నీజలమయం అయ్యాయని, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా వారు దూరదృషితో వ్యవహరించకపోవడం వలన ప్రజలు నరకంఅనుభవిస్తున్నారని పౌర సంక్షేమ సంఘం నాయకులు సి.హెచ్. అజయ్ కుమార్ ఆవేదనవ్యక్తంచేసారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం తూరంగి గ్రామ పంచాయతీపై ప్రత్యేకంగా దృష్టిపెట్టిధీర్ఘకాలంగా ఉన్న సమస్యలనుపరిష్కరించాలనిఅజయకుమార్‌విజ్ఞప్తి చేసారు. జయప్రకాశ్ నగర్ ముంపు ప్రాంతాన్ని జోగా అప్పారావు నాయకత్వంలో పరిశీలించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపిక్రిష్ణ కాలనీ మీదుగా నిర్మించిన కాలువ నీరు ప్రవహించకుండా పంచాయితీ అధికారులు అడ్డుకట్ట వేయడం క్షమించరానిదన్నారు. ఈ ప్రాంతంలో గతంలో ఉన్న పెద్ద తూరను గానీ, కల్వర్ట్‌ను గానీ తక్షణం నిర్మించాలని అప్పారావు డిమాండ్ చేసారు. జనసేన నాయకులు కాళ్ళ గోపి, మేడిశెట్టి నానిలు మాట్లాడుతూ గోపిక్రిష్ణ కాలనీ కాలువ నిర్మాణ పనులు, రివిటింగ్‌పనులు కాలువ చివరి వరకూ పూర్తిచేయకపోవడం వలన ఈ కాలువ ప్రక్కగా వెళ్ళే హై ఓల్టేజ్ కరెంటు స్థంభాలు రెండు నెలల క్రితం కూలిపోవడాన్ని, ప్రమాదకర ఆఘటననువారుఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇప్పటికైనా అధికారులు ఈ సమస్యలు పరిష్కరించాలని, నూతన శాసనసభ్యులు పంతం నానాజీ తూరంగి సమస్యలపై దృష్టి సారించాలని వారు కోరారు.

## శ్రీ సత్యదేవుని దర్శించుకున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దర్శనార్థం పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు విచ్చేశారు. ముందుగా దేవస్థానం అధికారులు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. శ్రీ స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. ఏఈఓ దామోర్ల కృష్ణారావు శ్రీ స్వామివారి ప్రసాదం అందజేశారు.

## హరీష్ మాధుర్ నియామకం పై హర్షం



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ విప్‌గా అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ నియామకం పట్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ మీరాన్ షరీఫ్ హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత లోక్ సభ స్పీకర్ జి.ఎం.సి బాలయోగి తగ్గ తనయుడిగా పేరు సంపాదించుకున్నారని తెలియజేసారు.కోనసీమ సమస్యల పట్ల అవగాహన ఉన్నటువంటి వ్యక్తి అని అన్నారు.

జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనకిచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకునీ కోనసీమను అభివృద్ధి పథంలో నడిపిస్తారని షరీఫ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతత్వం అలవర్చుకోవాలి







### - ఉడిపి స్వామీజి

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** పేజావర్ మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విశ్వప్రసన్న తీర్థ స్వామీజీషష్టిపూర్తిమహోత్సవసందర్భంగావిశాఖపట్నం శ్రీరాఘవేంద్ర స్వామి బృందావన సన్నిధిలో మాధ్వ సంఘ ఆధ్వర్యంలో విశేష కార్యక్రమాలు నిర్వహించారు.తొలుతమఠమేనేజర్‌పండిత పవనాచార్య మరియు భక్త బృందం పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. సింహాచల దేవస్థానం అధికారులు మరియు సిబ్బందిస్వామీజీని ఘనంగా సత్కరించిప్రసాదాన్నిఅందజేశారు.శ్రీరాఘవేంద్ర స్వామి బృందావనానికి విశేష పూజలను స్వామీజీ నిర్వహించారు. ప్రధాన అర్చకులు ప్రసాద్ మరియు అజయ్ త్రిపాఠి, యాతగిరి హరి ఆచార్లు బృందావనానికి విశేషమైన పుష్పాలంకారాన్ని చేశారు. భక్తులందరూ సామూహికంగా స్వామీజీకి పాద పూజలు నిర్వహించి ఫల మంత్రాక్షతలు పొందారు. అనంతరం భక్తులనుద్దేశించి స్వామీజీ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన అందరికీ అవసరమని, తద్వారా ఆత్మోన్నతి సాధించగలమని అన్నారు. ఇటీవల అయోధ్యలో శ్రీబాలరామ ప్రతిష్ట కార్యక్రమం విజయవంతంగా జరిగిందంటే భారత ప్రధాని నరేంద్ర మోడీతో పాటు యావత్ ప్రపంచ ఆధ్యాత్మిక చింతనపరుల ప్రార్థనేఅందుకుకారణమని చెప్పారు. షష్టిపూర్తి వేడుకలు భక్తుల సమక్షంలో జరగడం భగవత్ కృపగా భావిస్తున్నానని అన్నారు. శ్రీరాఘవేంద్ర స్వామి పంచలోహ విగ్రహానికి తులాభార కార్యక్రమాన్ని స్వామీజీ చేతులమీదుగాజరిపించడమే కాక భక్తులందరినీ భాగస్వాములను చేస్తూ వారుఅందజేసే కానుకలను తులాభారంలో సమర్పించడం స్వామీజీవిశాల హృదయానికి నిదర్శనమని భక్తులు కీర్తించారు. పేజావర్ మఠం ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా శ్రీరాఘవేంద్ర బృందావన కార్యక్రమాలను విజయవంతంగా, భక్తుల మనోభీష్టానికిఅనుగుణంగానిర్వహిస్తున్నమేనేజర్‌పండిత పవనాచార్యను గజమాలతోస్వామీజీఘనంగా సత్కరించి ఆశీర్వదించారు. సింహాచలం ఆంజనేయ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు రమేష్, అదే విధంగా మధ్వ సంఘ సభ్యులు ఆర్మీ లక్ష్మణ్‌రావుతో పాటు పలువురిని స్వామీజీ దుస్సాలువాలతో సత్కరించారు.

దాస సాహిత్య మండలి సభ్యులందరితో స్వామీజీ కొద్దిసేపు ముచ్చటించి అనేక విషయాలను తెలుసుకున్నారు. అంతరం దాస సాహిత్య మండలిచే స్వామీజీని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాధ్వపురోహితులుయాతగిరి మద్వేష్, డాక్టర్ యాతగిరి పరశురామ్, యాతగిరి శ్రీనివాసాచార్,అనురాధతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.అందరికీ తీర్థప్రసాదాలను అందజేసారు.

## విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు ఒలింపిక్ రన్




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు ఒలింపిక్ రన్ ప్రతి ఏటా జూన్ 23 న నిర్వహిస్తున్నట్లు జోన్ కన్వీనర్ స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు తాళ్లూరి వైకుంఠం పేర్కొన్నారు. ఆది వారం ఉదయం స్థానిక మెహర్ కాంప్లెక్స్ వద్ద ఒలింపిక్ రన్‌ను వార్డ్ కౌన్సిలర్ బలుసు శ్రీనివాసు జండా ఊపి ప్రారంభించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయి రామకృష్ణ మాట్లాడుతూ శారీరక దృఢత్వం తో పాటు జాతీయ సమైక్యతకు క్రీడలు దోహద పడతాయని తెలిపారు. రెండు దశాబ్దాలుగా క్రమం తప్పకుండా ఒలింపిక్ రన్ ను నిర్వహిస్తున్న వైకుంఠం ను బడుగు శ్రీకాంత్, అడబాల కుమార స్వామి అభినందించారు. ఈ రన్‌లో కౌన్సిలర్ బలుసు వాసు, అడబాల కుమారస్వామి,బడుగు శ్రీకాంత్,సీనియర్ ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు నిమ్మకాయల కిరణ్,స్వాతి,ఉపాధ్యాయులు ఏ. ఎల్. వి .కుమారి,కే శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు ఈ.వీరబాబు, కొప్పి నాగేశ్వరరావు, బ్రహ్మన్న మాస్టర్ ,బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్,ప్రతిభ హైస్కూల్ తదితర పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.వీరికి బలుసు వాసు, అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, నిమ్మకాయల కిరణ్ కుమార్, తోటకూర సాయి రామకృష్ణ ల చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.

## క్రీడలతో శారీరక దృఢత్వం




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం అందిస్తాయని మార్షల్స్ ఆర్ట్స్ గ్రాండ్ మాస్టర్ టి.అబ్బులు అన్నారు అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని వద్దిపర్రు గ్రామంలోని పల్లేటి వారి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒలింపిక్ కార్యక్రమాన్ని మదర్ తెరిసా స్పోర్ట్స్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు ఆదివారం నిర్వహించారు. ఒలింపిక్ రన్నింగ్ చేశారు. ఈ సందర్భంగా మార్షల్ ఆర్ట్స్ గ్రాండ్ మాస్టర్ టి.అబ్బులు మాట్లాడుతూ చదువు మనకి జ్ఞానాన్ని ప్రసాదిస్తే ఆటలు మానసిక ఉల్లాసాన్ని శారీరిక దృఢత్వాన్ని కల్పిస్తాయి, అలాంటి మానసిక ఉల్లాసాన్ని కలిగించే క్రీడలు ఎన్నో చిన్ననాటి నుండే అభ్యసిస్తే ఆరోగ్యానికి ఆత్మరక్షణకు ఉపయోగపడతాయని అన్నారు. రన్నింగ్‌లో పాల్గొన్న విద్యార్థులందరికీ ఒలింపిక్ అసోసియేషన్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది ఈకార్యక్రమంలో కరాటే మార్షల్ ఆర్ట్స్ డైరెక్టర్ టి.వెంకటలక్ష్మి, మాస్టర్ టి.లక్ష్మీసందీప్ కిరణ్, పల్లేటి చారిటబుల్ టెస్ట్ వాలంటర్స్ వానాది చిన్నారి, దిడ్ల విజయ్, పల్లికొండ విజయ్ వీరవల్లి నాగలక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపుమేరకు పిఠాపురం పట్టణంలో ఎండకు, వానకు తడుస్తూ వీధి వ్యాపారం చేస్తున్న వ్యాపారులకు వాసవి క్లబ్ తరపున గొడుగులు పంపిణీ చేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపుమేరకు స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం ఉదయం డాన్ టూ డెస్క్ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిల్వర్ స్టార్ కేసీ జిఎఫ్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ నల్లూరి నూకరాజు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నాగమల్ల రాజారావు ,ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వెలగా వెంకట నగేష్, రీజియన్ చైర్మన్ కంతేటి లక్ష్మీనారాయణ( చిన్న),జోన్ చైర్మన్ కె.వి.ఆర్ మూర్తి, డిస్ట్రిక్ట్ ఆఫీసర్ బత్తుల ఉమా మహేష్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు, కంపాస్ బాక్సు, వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారు. అనంతరం ఓల్డ్ బస్టాండ్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ చేశారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సేవా గుణంతో పాటు పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటారని తద్వారా బడుగు బలహీన వర్గాలకు ఆదుకునే విధంగా విద్య, వైద్యం అందే విధంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఇంటర్నేషనల్ క్లబ్ తరపున చీర ,సారే అందజేశారు .వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ కి పిఠాపురం పట్టణానికి చెందిన కంచర్ల శ్రీరామచంద్రమూర్తి మరణ అనంతరం ఐ డొనేషన్ చేశారు .కార్యక్రమంలో పిఠాపురం శాఖ అధ్యక్షులు కొత్త దేవ జగన్మోహన్రావు, సెక్రటరీ కడిమి చర్ల శంకర్, ట్రెజరర్ మంచి కంటి సుబ్బారాయుడు, మద్దాల కుమార్, పెనుగొండ నాగేశ్వరరావు ,వరద వెంకన్నబాబు, వెలగా సుజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపురంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీజీ విగ్రహాల ఆవిష్కరణ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఆదివారం వాసవి క్లబ్స్, పెద్దాపురం వారి ఆధ్వర్యంలో పెద్దాపురం పట్టణంలో నాలుగ చోట్ల మహాత్మ గాంధి విగ్రహాలు అవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా వాసవి మాత ఆలయం వద్ద, చాచా ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద, సూనిల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద, ప్రతిభా ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద, విగ్రహా అవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీలలిత క్లబ్ ప్రెసిడెంట్ గ్రంది కృష్ణ, సెక్రటరీ మాడిశెట్టి సతీష్, ట్రేజరర్ అత్తిం.రమేష్, శ్రీ అదిత్య క్లబ్ ప్రెసిడెంట్ మండవిల్లి భస్కరరావు, సెక్రటరీ గొల్లపూడి సునీత్, ట్రేజరర్ పాబోలు సత్య ప్రసాద్, శ్రీ బాలాజీ క్లబ్ ప్రెసిడెంట్ గొల్లపూడి గాయత్రి, ట్రేజరర్ అత్తిం రాణి జోత్న్స, సెక్రటరీ పాబోలు సీతా మహాలక్ష్మి, ఆయోధ్య రామ క్లబ్ ప్రెసిడెంట్ గొల్లపూడి సునిల్, స్రెకటరీ బోండాడ అదిత్య, ట్రేజర్-పసుమర్తి కృష్ణ మరియు జెడ్.సి. కాళ్ళ వెంకటేష్, డిస్టిక్ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## పెద్దాపురం మండలంలో ప్రత్యేక శానిటేషన్

### - పర్యవేక్షించిన ఇఓ&పిఆర్‌డి సత్యనారాయణమూర్తి



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** జిల్లా పంచాయతీ అధికారిణి భారతీ సౌజన్య, డిఎల్‌పిఓ ఎం.బాలామణి, ఎంపిడిఓ ఎం.ఉషారాణి ఆదేశాల మేరకు పెద్దాపురం మండల ఇఓ & పిఆర్‌డి నక్కా సత్యనారాయణమూర్తి పర్యవేక్షణలో మండలంలోని 23 గ్రామ పంచాయతీల పరిధిలో ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయా గ్రామాలలో త్రాగునీరు సరఫరా చేస్తున్న విధానాన్ని పరిశీలించి పలు జాగ్రత్తలు పాటిస్తూ ప్రజలకు త్రాగునీరు సరఫరా చేయాలని, పంచాయతీ సెక్రటరీలకు సూచించారు. అలాగే ట్యాంక్‌ల వద్ద, పైపులైన్లు, కుళాయిల వద్ద పరిశుభ్రంగా ఉంచాలని, త్రాగునీటిని క్లోరినేషన్ చేయాలని, త్రాగునీటి శాంపిల్స్ ఎప్పటికప్పుడు పరిశీలించి పరీక్షలు చేయాలని సూచించారు. దీనితోపాటు మండలంలోని గ్రామాలలో శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టి మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. ప్రజలకు ముఖ్యంగా నిల్వ పదార్థాలు, నిల్వ ఉంచిన మాంసం, చేపలు వంటి పదార్థాలు తీసుకోవద్దని, కాచి చల్లార్చిన వేడినీటిని మాత్రమే ప్రజలు త్రాగాలని, ఆ విధంగా పంచాయతీ సెక్రటరీలు ప్రజలకు అవగాహన కల్పించాలని ఇఓ & పిఆర్‌డి నక్కా సత్యనారాయణమూర్తి సూచించారు. దీనిలో భాగంగా దివిలి, చంద్రమాంపల్లి, తిరుపతి, ఆనూరు గ్రామాలలో వాటర్ ట్యాంక్‌లను ప్రత్యేక శానిటేషన్ పరిశీలించి పలు సూచనాలు చేశారు. ఆయన వెంట పంచాయతీ సెక్రటరీలు ఈశ్వరరావు, శ్యామలాదేవి, పద్మరాజు, పలువురు సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది, ఎఎన్‌ఎంలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు ఉన్నారు.

## ఈనెల 24వ తేదీ సోమవారం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" నిర్వహణ

### - జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఈ నెల 24వ తేదీ సోమవారం కాకినాడ జిల్లా నూతన కలెక్టర్‌గా సగిలి షణ్మోహన్ బాధ్యత స్వీకరిస్తారని అనంతరం ఉదయం 10 గంటల నుంచి కాకినాడ కలెక్టర్ కార్యాలయం వివేకానంద సమావేశపు హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్) నిర్వహించడం జరుగుతుందని ఆదివారం కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం కింద వివిధ సమస్యలపై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందన్నారు. కాకినాడ కలెక్టరేట్‌తో పాటు జిల్లాలోని అన్ని డివిజినల్, మండల కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాల్లో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ అర్జీలు సంబంధిత అధికారుల కార్యాలయంలో అందచేయాలని జేసీ సూచించారు.

## ఎమ్మెల్యే శిరీష దేవి విజయోత్సవ ర్యాలీకి కూటమి నాయకులు తరలిరావాలి

### - నియోజకవర్గం టిడిపి శ్రేణుల పిలుపు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యులుగా ఎన్నికై ప్రమాణ స్వీకారం అనంతరం తొలిసారిగా నియోజకవర్గంలో అడుగుపెడుతూ ఈనెల 26న విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని నియోజకవర్గానికి చెందిన టిడిపి, జనసేన, బిజెపి, రాష్ట్ర, పార్లమెంటరీ, జిల్లా, నియోజకవర్గం, మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ స్థాయిలో తరలిరావాలని రంపచోడవరం నియోజకవర్గం టిడిపి కార్యాలయం నుండి టిడిపి శ్రేణులు పిలుపు నిచ్చారు. బుధవారం ఉదయం 9గం లకు ఏర్పాటు చేసిన విజయత్సోవ ర్యాలీ సందర్భంగా బాపనమ్మ తల్లి గుడి వద్దకు చేరుకొని, తొలి తగ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించి దర్శించుకొన్న అనంతరం అక్కడ నుండి ర్యాలీగా బయలుదేరి రంపచోడవరం చేరుకొని మాజి ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి ఇంటి సమీప ఆవరణంలో వాహనాలను నిలుపుకుని, అక్కడి నుంచి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా నడుచుకుంటూ బాణా సంచా కాల్చుతూ ,తీన్మార్ ప్రోగ్రాం తో స్థానిక ప్రధాన కేంద్రం వద్దకు చేరుకుని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ అలానే తెలుగుదేశం పార్టీ వ్యవస్థపకులు నందమూరి తారకరామారావు విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం కార్యక్రమంను ఉద్దేశించి ఎమ్మెల్యే శిరీష దేవి ప్రసంగిస్తారు అన్నారు. అక్కడ నుంచి ర్యాలీగా బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు గంగవరం చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన విందులో పాల్గొంటారన్నారు. అనంతరం అడ్డతీగల మండల ప్రధాన కేంద్రంలో ర్యాలీ కార్యక్రమం ముగించుకుని అక్కడ నుండి పాపంపేట ,కొనలోవ మీదుగా చేరుకుంపాలెం వయా జడ్డంగి, సింగంపల్లి, ఒట్టిగడ్డ దూసరపాము గ్రామాల మీదుగా ర్యాలీగా వచ్చి రాజవొమ్మంగి మండల ప్రధాన కేంద్రానికి చేరుకుని గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం రాత్రి జరుగు డీజె కార్యక్రమంలో ఎమ్మెల్యే శిరీష దేవి భాస్కర్ హాజరవుతారన్నారు.

## 2019 క్రాప్ ఇన్సూరెన్స్ రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలి

### - జనసేన పార్టీ కార్యదర్శి నాగబాబుకు వినతి పత్రం





**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** ప్రకృతి వైపరీత్యాల కారణంగా 2019-20 సంవత్సరాలలో వంటలు నష్టపోయిన రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ అందేలా ఎన్డీఏ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబుకు గొల్లప్రోలు విశాల సహకార పరపతి సంఘం మాజీ అధ్యక్షుడు పడాల ఏసు వెంకటరత్నం వినతి పత్రం అందజేశారు. ఆదివారం గొల్లప్రోలు పట్టణ శివారు రైస్ మిల్ లో గలుపిల్లి పెదబాబి, బస్సా చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన టిడిపి, జనసేన, బిజెపి పార్టీల విజయోత్సవాలకు విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబుకు జనసేన పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికి పూలగుచ్చాలు అందించి చాలువా కప్పి జనసేన పార్టీ సీనియర్ నాయకుడు గల్లపల్లి పెదబాబి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గొల్లప్రోలు వ్యవసాయ సొసైటీ మాజీ అధ్యక్షుడు పడాల యేసు వెంకటరత్నం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబుకు 2019-20 నాటి రైతు సమస్యలను 20 నిమిషాల పాటు క్లుప్తంగా వివరించారు. 2019-20 సంవత్సరంలో గొల్లప్రోలు సొసైటీ తరపున సీతానగరం, లక్ష్మీపురం లోతట్టు ప్రాంతాల 768 మంది రైతులకు పిఠాపురం డిసిసిబి బ్యాంకు ద్వారా క్రాప్ ఇన్సూరెన్స్ రుసుము రైతులు చెల్లించినా డిసిసిబి బ్యాంక్ అధికారుల తప్పిదం కారణంగా సంవత్సరం రైతులకు అందాల్సిన పంటల బీమా అందలేదని పడాల యేసు వెంకటరత్నం వివరించారు. దీనివల్ల రైతులు సుమారు మూడు కోట్ల యాభై లక్షలు రూపాయలు రైతన్నలు నష్టపోయారని గొల్లప్రోలు విశాల సహకార పరపతి సంఘం మాజీ అధ్యక్షుడు పడాల యేసు వెంకటరత్నం తెలియపరిచారు. సదరు రైతుల భీమా సొమ్ము ప్రభుత్వం రైతులు అందేలా చర్యలు అమలుపరచాలని నాగబాబును కోరారు. అలాగే గొల్లప్రోలు వ్యవసాయ సొసైటీకి 2014- 2021 సంవత్సరం వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు కోటి రూపాయలు దాకా కమిషన్ వచ్చిందని, ఇంకా 80 లక్షల రూపాయలు వరకు కమిషన్ రావలసి వుందని, దీనిపై కూడా ఎన్డీఏ ప్రభుత్వం చర్యలు చేపట్టి రైతులకు మేలు జరిగే విధంగా ప్రణాళికలు అమలు పరచాలని నాగబాబును మాజీ సొసైటీ అధ్యక్షుడు పడాల కోరారు. పిఠాపురం నియోజకవర్గంలో అలాగే 12 సొసైటీలులోను 8,000 మంది రైతులకు నాలుగు శాతం వడ్డీ రాయితీ రైతులు ఖాతాల్లో జమ కావడం లేదన్నారు. ప్రభుత్వం రైతులు ఖాతాల్లోకి సకాలంలో వడ్డీ రాయితీ జమ చేసే విధంగా చర్యలు చేపట్టాలని నాగబాబుని కోరారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు, ప్రముఖ వ్యాపారవేత గలపల్లి పెదబాబి, మొగలి రాజా నాయుడు, త్రిబుల్ ఆర్ తెలుగు చలనచిత్ర నటుడు, హీరో మొగలి రాజా, స్థానిక నాయకులు బలిరెడ్డి గంగబాబు, అక్కిరెడ్డి శ్రీనివాసు, గొంతు రెడ్డి గంగ బాబు, బుడంకాయల దొరబాబు, జనసేన పార్టీ కాబోయే టౌన్ అధ్యక్షులు మామిడాల సూరిబాబు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బడేటి చంటితో నగర మేయర్,కార్పోరేటర్ల భేటీ

### - నగరాభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలని నిర్ణయం

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరుశాసనసభ సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి)ని ఆదివారం ఉదయం పవర్ పేటలో ఉన్న శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు,డిప్యూటీ మేయర్లు,కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి,బొకే ఇచ్చి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా శాసనసభ్యులు చంటి మాట్లాడుతూ నగర అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పని చేద్దామన్నారు. ప్రభుత్వం నుండి ఎక్కువ నిధులు తీసుకొచ్చే బాధ్యత తను తీసుకుంటానని ఎమ్మెల్యే అన్నారు. మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూనగరఅభివృద్ధివిషయంలో శాసన సభ్యులు చంటి వెంట నగరపాలక సంస్థపాలకవర్గంఉంటుందన్నారు. శాసన సభ్యులు చంటిని కలిసిన వారిలో డిప్యూటీ మేయర్లు ఎన్ సుధీర్ బాబు,గుడిదేశి శ్రీనివాస్,40మందికి పైగా కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌గా దినేష్ కుమార్ నియామకంపై హర్షం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ గా సీనియర్ ఐఏఎస్ అధికారి దినేష్ కుమార్ ను ప్రభుత్వం నియమించడంపై గిరిజన ప్రాంతంలో ఆదివాసీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా దినేష్ కుమార్ పనిచేసారు. ఆయన గిరిజన ప్రాంతంలో పనిచేసిన సమయంలో ఆదివాసీలతో పాటు అన్ని వర్గాలతో మమేకమై, ముఖ్యంగా గిరిజనులకు అనేక సేవలు అందించి, గుర్తింపు పొందిన మంచి ఐఏఎస్ అధికారి దినేష్ కుమార్ పూర్తిగా గిరిజన ప్రాంతంలో పనిచేసేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా బదిలీ పై రావడం హర్షణీయమని పలువురు గిరిజన నాయకులు పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని వారు నూతన జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నేడు మరిడమ్మ అమ్మవారి హుండీల లెక్కింపు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి హుండీల లెక్కింపు కార్యక్రమం ఉదయం 8 గంటలకు నిర్వహించబడునని దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ మరియు కార్య నిర్వాహణాధికారి సిహెచ్.రామ మోహనరావు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన ఛైర్మన్ దేవదాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, దేవస్థాన సిబ్బంది పాల్గొననున్నారు.

# సీపోర్టు లిమిటెడ్ సంస్థ సేవలు చిరస్మరణీయం

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్:** చుండ్రు సుబ్బయ్యమ్మ రోటరీ ఆశ్రయ వృదాశ్రమంలో 20 లక్షల రూపాయల నిధులతో లిఫ్ట్ సౌకర్యం కల్పించిన కాకినాడ సీపోర్డు లిమిటెడ్ సంస్థ సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని రోటరీ ఆశ్రయవృద్ధాశ్రమం చైర్మన్ టి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ పేర్కొ న్నారు. కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట గ్రామం రాయుడుపాలెంలోగల రోటరీ ఆశ్రయ వృద్ధాశ్రమంలో 20 లక్షల రూపాయల విలువచేసేలిఫ్ట్,యోగాహాల్‌బీకిచెన్‌హాల్ ప్రారంబించోత్సవా కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి రోటరీ ఆశ్రమ వృద్ధా ఆశ్రమం చైర్మన్ టి.వి.ఎస్.ఎన్.రెడ్డి అద్యక్షత వహించగా కాకినాడ సీపోర్ట్స్ లిమిటెచ్ సి.ఇ.ఒ. మురళీధరన్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. తొలుత రోటరీ ఆశ్రయ వృద్ధాశ్రమానికి అన్నపూర్ణ పథకం క్రింది 30 వేల రూపాయలు అందించిన దాతలను ముఖ్యఅతిధి కాకినాడ సీపోర్టు సి.ఇ.ఒ. మురళీధరన్ రోటరీ క్లబ్ కాకినాడ గోల్డెన్ జూబ్లీ ప్రెసిడెంట్ నరహరిశెట్టి రవికృష్ణ, వృద్ధాశ్రమం సెక్రటరీ సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా సాలువా కప్పి, పుష్పాగుచ్చం అందించి జ్ఞాపికను బహుకరించి ఘనంగా సత్కరించారు. అదేవిదంగా రోటరీ ఆశ్రమ వృద్ధాశ్రమానికి సేవలు అందించిన ఉషారాణి, పద్మజవాణి, పాస్ట్ ప్రెసిడెంట్ డా॥ టి.వి. బాలకృష్ణ, సత్యపాల్, నేతి నాగేశ్వరరావు, వి.వి.వి.వర్మ, లంక సాయిబాబా, డా॥ కామరాజు, శ్రీ విజయలక్ష్మీ బాయిల్ & రా రైస్ మిల్ అధినేత గోలుగూరి హరనాధరెడ్డి, యార్లగడ్డ జగదీష్‌లను, మురళీధరన్, రవికృష్ణ, టి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, సుబ్రహ్మణ్యం లను ఘనంగా సత్కరించారు. 20 లక్షల రూపాయలతో నిర్మించిన లిఫ్ట్, మూడు లక్షల రూపాయలతో నిర్మించిన ధ్యానమందిరం, కిచెన్ రూమ్‌లను అతిధులు మురళీధరన్, డా॥ టి.వి. బాలకృష్ణ, డా॥ కామ రాజు చేతులమీదుగా రిబ్బన్ కత్తిరించి ప్రారంబించారు. ఈ సందర్భం కాకినాడ సీపోర్టు సి.ఇ.ఒ. మురళీధరన్ మాట్లాడుతూ రోటరీ వృదాశ్రమంలో ఎంతో మంది వృద్ధులకు సేవ చేసే అవకాశం కల్పిం చిన రోటరీ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు. రోటరీ ఆశ్రమ వృదాశ్రమం కార్యవర్గ సభ్యులు ముఖ్యఅతిథి మురళీధరన్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య, నల్లమిల్లి మాచారెడ్డి, పద్దరాజు, జి.కె.శ్రీనివాస్, నెక్కంటి శ్రీనివాస్, కుప్పిరెడ్డి సాంబమూర్తి, తమ్మన బోయిన ఏడుకొండలు, రోటరీ సభ్యులు, వృద్ధాశ్రమం వృద్ధులు పాల్గొన్నారు.






### ధ్యానమందిరానికి తలాటం హరీష్ సౌండ్ సిస్టం బహూకరణ



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** రోటరీ ఆశ్రయ వృద్ధాశ్రమానికి సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ 30 వేల రూపాయల సౌండ్ సిస్టమ్ చైర్సును బహుకరించడం అభినందనీయం అని రోటరీ ఆశ్రయ వృద్ధాశ్రమం చైర్మన్ టి.వి.ఎన్. ప్రసాద్ పేర్కొన్నారు.కాకినాడ రాయుడుపాలెంలో గల రోటరీ వృద్ధాశ్రమంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధ్యానమందిరంలో సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వృద్ధాశ్రమం చైర్మన్ ప్రసాద్ అధ్యక్షత వహించగా సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ ముఖ్యఅతిధిగా పాల్గొని సౌండ్ సిస్టమ్ బహుకరించారు. ఈ సందర్భంగా టి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ మాట్లాడుతూ సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్యాన మందిరానికి సౌండ్ సిస్టమ్ చైర్స్ బహూకరించిన చైర్మన్ తలాటం హరీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తలాటం హరీష్, హరీష్ చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ సుబ్బారావు మాట్లాడుతూ రోటరీక్లబ్ కి ఎలాంటి అవసరం వచ్చిన తమ ట్రస్టుల ద్వారా సహాయసహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు డా॥ టి.వి.బాలకృష్ణ, చార్మినార్ వర్మ, మమతా శ్రీనివాస్ ఆదిత్య, చందు, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అధైర్యపడవద్దు.... నేనుంటా మీ అండ

**- వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్**






**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** ఆదివారం రామచంద్రపురం పట్టణం కాకినాడ రోడ్డులో గల శ్రీ ప్రసన్న విగ్నేశ్వర ఫంక్షన్ హాల్ లో పట్టణం మరియు రామచంద్రపురం మండలం కు సంబంధించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాశ్ అధ్యక్షుతన నిర్వహించారు. ఈ సమావేశంలో సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఎలక్షన్ల ఫలితాలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు నిరుత్సాహ పడవద్దని ప్రజలు ఎప్పుడు వైఎస్ఆర్ పార్టీని అభిమానిస్తున్నారని, ప్రజల అండదండలు మనకు ఎప్పుడూ ఉంటాయని సూర్య ప్రకాష్ అన్నారు.

ప్రతి ఒక్కరికి నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, కార్యకర్తలందరూ కలిసికట్టుగా ధైర్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సూర్య ప్రకాష్‌కు మద్దతు తెలిపిన మరియు తనకోసం అహర్నిశలు కృషిచేసిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్, కాపు సంఘం నాయకుడు మరియు యోగా గురువు తొగరుమూర్తి. సూరిబాబు, శ్రీను, వెన్నిం టి రామ్ కుమార్ (బాబు), బంగారు బాబు, పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు మరియు మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షాలకు కురుస్తున్న పాఠశాలలకు మరమతులు చేయించాలి

**- గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలని సిపిఎం డిమాండ్**



**కూనవరం, మేజర్ న్యూస్ :** అనేక పాఠశాలలో కురుస్తున్నాయని వాటి చేయాలని :-మండలంలోని కూటూరు గ్రామంలో జరిగిన సమావేశంలో వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య మాట్లాడుతూ గ్రామాల్లో మంచి నీటిని ఇంటింటికి కుళాయిల ద్వారా అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. జలజీవన్ మిషన్ పథకాల ద్వారా అందించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని అన్నారు.

గ్రామాల్లో వీధి రోడ్లకు ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్.నిధులు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దారుణంగా ఉందని మండలంలోని కురుస్తున్న పాఠశాల లను తీసేసి కొత్త పాఠ శాలలు కట్టించాలని డిమాండ్ చేసారు. కొండాయిగూడెం గ్రామంలోని పాఠశాల పరిస్థితి దారుణంగా ఉందని గత 3 ఏళ్లుగా ఎన్నో రాస్తా రోకోలు మెమోరాండంలు గ్రామస్తులు ఇచ్చినా ఫలితం లేదని అన్నారు.గ్రామ పంచాయితీలకు రావాల్సిన నిధులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎంపీటీసీలు అమ్మాజీ, జయసుధ,సర్పంచులు నాగమణి, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- సమాజానికి నష్టాన్ని కలిగించే మాదకద్రవ్యాలను అరికడదాం**
**- డ్రగ్స్ నియంత్రణపై యువతకు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పిద్దాం**
**- స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాసరావు**



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం కొవ్వూరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలోగల ప్రభుత్వ బీసీ సంక్షేమ వసతి గృహం కొవ్వూరు నందు మాదకద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం, వాటి దుష్ప్రభావాలపై స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు కమిషనర్ ఆఫ్ స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో, మంగళగిరి, సూపరింటెండెంట్ ఆఫ్ పోలిస్, రాజమహేంద్ర వరం మరియు డిస్ట్రిక్ట్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఆఫీసర్ పి.సోమశేఖర్ సంయుక్త ఆదేశాలు మేరకు ఈనెల 26వ తేదీన నిర్వహించనున్న ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని కొవ్వూరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో గల కొవ్వూరు బీసీ సంక్షేమ వసతి గృహం నందు విద్యార్థులకు మాదకద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం, వాటి దుష్ప్రభావాలును వివరిస్తూ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినదన్నారు.

సమాజానికి నష్టాన్ని కలిగించే మాదకద్రవ్యాలను నియంత్రించే విధంగా యువతకు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. మాదకద్రవ్యాలు వినియోగం వలన సామాజిక, మానసిక, శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని, అందుకే దేశభవిష్యత్తును కుంగదీసే మాదకద్రవ్యాలను పకడ్బందీగా అరికడదామన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టంపై ప్రజల్లో అవగాహన పెంచాలని 1987లో ఐక్యరాజ్య సమితి సాధారణ సభ తీర్మానించిందని, ప్రతి ఏటా జూన్ 26న మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ. కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ అవగాహన సదస్సు నందు హాస్టల్ వార్డెన్ ఆర్.చిరంజీవి వారి సిబ్బది తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొవ్వూరు మండలం, వేములూరు గ్రామంలో మాదక ద్రవ్యాల వినియోగం, దుష్ప్రభావాలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు గ్రామానికి చెందిన గ్రామపెద్దలు, యువత పాల్గొన్నారు.

## తన జీవితాన్ని కష్టజీవులకు అంకితం చేసిన సూర్యారావు

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** తన జీవితం మొత్తాన్ని కష్టజీవుల కోసమే స్వర్గీయ యాసలపు సూర్యారావు అంకితం చేశారని పెద్దాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అన్నారు. అభ్యదయ కవి, సిపిఎం నాయకులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ స్వర్గీయ యాసలపు సూర్యారావు 12వ వర్ధంతి సభ కవితా గోష్ఠి సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు జోశ్యుల కృష్ణబాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు పాల్గొని యాసలపు సూర్యారావు కౌన్సిలర్‌గా ఆయన చేసిన పలు సేవల గురించి వివరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.రాజశేఖర్ తెలుపుతూ సూర్యారావు చనిపోయి 12 సం.లు అయినా ఆయన ఆశయాలు మన అందరి మధ్య బ్రతికే ఉన్నాయన్నారు. సిపిఎం జిల్లా నాయకులు దువ్వా శేషుబాబ్జీ, జెవివి నాయకులు బి.అనంతరావు, యుటిఎఫ్ నాయకులు సూరిబాబు, సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షులు చల్లా విశ్వనాథం, కార్యదర్శి కొత్త శివ, సిపిఎం గౌరవాధ్యక్షులు బుద్ధా శ్రీనివాస్, సిఐటియు నాయకులు దాడి బేబిలు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు, మంజుల, అజయ్ కుమార్, కోటి, విశ్వనాథం, ప్రసాద్, అప్పన్న, నరసింహమూర్తి, సత్తిబాబు, కేదారి నాగు, ప్రజానాట్యమండలి నాయకులు కృష్ణ, వీర్రాజు, రాంబాబు, సత్యనారాయణ, సుబ్బలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు. దీనికి ముందుగా సూర్యారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తత అవసరం

**- త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించిన మున్సిపల్ కమీషనర్ 'పద్మావతి'**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సీజనల్ వ్యాధుల నేపథ్యంలో పురపాలక సంఘ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పెద్దాపురం మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి సూచించారు. ఆదివారం ఆమె పురపాలక సంఘ పరిధిలోని త్రాగునీటి సరఫరా విధానాన్ని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలసి పర్యవేక్షించారు. ముఖ్యంగా త్రాగునీటిని శుభ్రపరచి, క్లోరినేషన్ చేసి ప్రజలకు త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని ప్రజలు కాచి చల్లార్చిన వేడినీటిని మాత్రమే త్రాగాలని ఇల్లు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, కూలర్లు, టైర్లు, కొబ్బరి బొండాలు, ఇతర సామాగ్రి, తదితర వాటిలో నీరు నిల్వ లేకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నిల్వ పదార్ధాలు, నిల్వ ఉంచిన మాంసం, చేపలు, వంటివి తినకూడదని, ఆమె ప్రజలకు సూచించారు. పట్టణ పరిధిలోని 29 వార్డులలో ఆయా సచివాలయాల సిబ్బంది, ఏఎన్ఎంల ఆధ్వర్యంలో ప్రజలకు ఈ విషయంపై అవగాహన కల్పించడం జరుగుతుందని, ఆమె తెలిపారు. అలాగే పురపాలక సంఘంలో శానిటేషన్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, డ్రైన్లలో, కాల్వలో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచడం జరుగతుందని, దానికి సంబంధించి శానిటేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు కమీషనర్ తెలిపారు. ఆమె వెంట మున్సిపల్ ఏఇ జీవకృష్ణప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు, ఇంజనీరింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిట్కో గృహాల రుణాలు చెల్లించాలా? వద్దా?

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** టిట్కో గృహాల బ్యాంకు రుణాలను చెల్లించాలా?వద్దా?అనే మీమాంసలో లబ్ధిదారులుఉన్నారు.పది సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం తనవాటా పూర్తిగా చెల్లించిందని ఇటీవల పురందేశ్వరి తెలిపారు. ఎన్డీఏ కూటమి గృహాలను మంజూరు చేసింది, బ్యాంకు రుణాల ప్రాతిపదికన లబ్ధిదారులకు ఇచ్చారు. అప్పట్లో అవి అసంపూర్తిగా ఉండడంతో ప్రభుత్వమారివైసిపిప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను 1లక్ష రూపాయలు చెల్లించి బ్యాంకు రుణం తీర్చేలా ప్రతిపాదన, 50వేల రూపాయలు సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టాల్సి ఉంది, అయితే వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీ మేరకు లక్ష రూపాయలు ఇల్లును50వేలకు,50 వేల రూపాయల ఇల్లును 25 వేలకు కుదించారు, అయినప్పటికీ వైసీపీ 5సంవత్సరాల పాలనలో ఇల్లు నిర్మాణం పూర్తి కాకపోవడంతో లబ్ధిదారులకు కొందరికి మాత్రమే లభించాయి, ఇల్లు పూర్తి కాకపోయినప్పటికీ బ్యాంకుల నుండి లబ్ధిదారులకునోటీసులురావడంతోలబ్ధిదారుడు లబోదిబోమంటు న్నారు, 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బ్యాంకు రుణం రద్దుపరిచి ఇల్లు నిర్మాణం పూర్తి చేసి ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు, అయితే ఇటీవల ఎన్డీఏ కూటమి అధికారంలోకివచ్చాక మంత్రినిమ్మలరామానాయుడు లబ్ధిదారులనుమౌలిక సదుపాయా లపై ఆరా తీయడానికి వెళ్లారు. మంత్రిని లబ్ధిదారులు బ్యాంకు నుండి రుణాలు చెల్లించాలని ఒత్తిడి వస్తోందని తెలుపగా మంత్రి రుణాలు చెల్లించాలని అన్నట్లుగా లబ్ధిదారులు చెబుతున్నారు.

## కూటమి ఘనవిజయంతో ఎమ్మెల్యేలు,నేతల సమావేశం

**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని సిహెచ్ పోతేపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన ఎన్నికలలో కూటమి ఘన విజయం సాధించడంతో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెలికాని సోంబాబు నివాసం వద్ద ఆదివారం ఉదయం విందు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా తాడేపల్లిగూడెం నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, కొవ్వూరు టిడిపి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు,మాజీ జెడ్పిటిసి ముళ్ళపూడి బాపిరాజు విందు పాల్గొన్నారు.ఈ క్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గంటబాబ్జి,ఎంఆర్‌డిబలరాం,మండలటిడిపి నాయకులు కూరాకుల బుజ్జి, ఇమ్మడి రత్నాజీ, గువ్వల మావుళ్ళ రావు,రేపూరి వెంకటేశ్వరరావు, కూనపాం రామారావు, పాల్గొన్నారు.

## గొల్లప్రోలులో ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలులోని బిజెపి పట్టణ కార్యాలయంలో ఆదివారం డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా అందరూ నడుచుకోవాలన్నారు. ముఖర్జీ ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడని, రాజనీతి శాస్త్రజ్ఞుడని, దేశం కోసం బలిదానమైన మహానీయుడని కొనియాడారు. ఈ సందర్భంగా ముఖర్జీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ముఖర్జీ వర్ధంతి ప్రారంభం నుండి ఆయన జయంతి జూలై 6 వరకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తొలిరోజు సేవా కార్యక్రమంలో భాగంగా స్థానికంగా పలు ప్రాంతాల్లో అనేక మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఉలవలశెట్టి శ్రీను, కిసాన్ మోర్చా నాయకులు వియ్యపు రాములు, కొత్తెం నాగేశ్వరరావు, మేడసాని కామరాజు, రమణ, తంగెళ్ళ బాబురావు, గారాపాటి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత








**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో చెందిన విద్యార్థినులు కాకినాడ నగరం నందు గల ఎన్టీఆర్ బీచ్‌లో చేపట్టిన 1000 కొబ్బరిచెట్లను నాటే కార్యక్రమంలో పాల్గొన్నట్టు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలియజేసారు.ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు, ఓజోన్‌పొర పరిరక్షణకు మొక్కలు సహాయపడతాయని, మానవమనుగడకు ఆధారమైన ప్రాణవాయువు చెట్లు నుండి లభ్యమవుతుంది. ఈరోజు ఆల్ ఈజ్ వెల్ వారు నిర్వహిస్తున్న మొక్కలు నాటే కార్యక్రమం ప్రశంసనీయం అని కొనియడారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ 'ఆల్ ఈజ్ వెల్' కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున 1000 కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమంలో తొలిదశగా ఈ రోజున ఎన్టీఆర్ బీచ్ నందు 250 చెట్లను నాటే కార్యక్రమంలో తమ కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారని తెలిపారు. మానవ మనుగడ పర్యావరణం పరిరక్షణ మీద ఆధారపడి ఉంటుందని ఆమె తెలిపారు. కమ్యూనిటీ సర్వీస్ ప్రోజక్ట్ అనే అకడమిక్ యాక్టివిటీ ద్వారా విద్యార్థులకు సర్వీస్ నేర్పించడం జరుగుతుంది, అదేవిధంగా విద్యార్థి దశనుంచే సర్వీస్ ఫర్ సొసైటీ అనే అలవాటు, అవగాహన విద్యార్థులకు చాలా అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖదేవి,ఫిజికల్ డైరెక్టర్‌ఎన్.సత్యవతి, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.